ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -117 పేజీలు - 08 వెల - 03/- శుక్రవారం 8 ఆగస్టు 2025

## చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు

# చేయడమే లక్ష్యం

- ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పన ఆర్ధిక సాయం
- ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ది
- నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం
- చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు






**మంగళగిరి,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వ హించిన 11వ జాతీయ చేనేత దినోత్స వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పా టైన వీవర్‌శాలను సందర్శిం చారు. అక్కడ చేనేత కళాకారులతో మిగతా2లో...

# రాజీ పడే ప్రసక్తే లేదు..

## ట్రంప్‌కు ప్రధాని మోడీ కౌంటర్



**న్యూఢిలీఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలపై ప్రధాని మోడీ స్పందించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని, భారత్ రాజీ పడే ప్రసక్తే లేదని మోడీ కౌంటర్ ఇచ్చారు. రష్యా ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై రెండుసార్లు అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

### - మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు




**న్యూఢిల్లీ,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** రూ. 750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వా యిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం మిగతా2లో...

## కళాకారుల సృజనాత్మకతకు

# ఆలంబన..చేనేత

### చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు

### డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)**చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్య మ భావనలకు, మన కళాకారుల సృజనాత్మక తకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా మిగతా2లో...

## సంస్కృతి, సంప్రదాయాలకు

# ప్రతీక చేనేతలు

- అమరావతిలో హ్యాండ్లూమ్
- మ్యూజియం ఏర్పాటు చేస్తా
- వ్యవసాయం తర్వాత అధికంగా
- ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ
- మంగళగిరిలో 11వ జాతీయ
- చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- నేత కళాకారులకు
- అండగా నిలుస్తామన్న లోకేశ్




**మంగళగిరిఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మిగతా2లో...



# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి..

### - నలుగురికి తీవ్ర గాయాలు

**విశాఖపట్నం,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు మిగతా2లో...

# పేదలకు మెరుగైన వైద్యం

### వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం

### చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి




**నూజివీడు,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కా లంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832 లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మిగతా2లో...

## రాష్ట్రంలో శాంతిభద్రతల

# వైఫల్యం

### గవర్నర్ నజీబ్‌ను కలిసిన వైకాపా నేతలు

### కడప జిల్లా ఘటనలు వివరించామన్న బొత్స



**విజయవాడ,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)**కడప జిల్లాలో రెండు జడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ మిగతా2లో...

# వివేకా హత్య కేసుపై ఎస్పీతో సునీత భేటీ

### నిందితుల బెయిల్ పిటిషన్ రద్దుపై చర్చ



2లో

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

- ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ
- నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు- , బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మిగతా2లో...

ప్రజా రిపబ్లిక్ — ప్రతి అక్షరం ప్రజల కోసం — RNI No:2023/87888



## రాజీ పడే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఈక్రమంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ.. "మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం. భారత్ ఎప్పుడూ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడదు. సుంకాల పెంపుతో నష్టం జరుగుతుందని నాకు తెలుసు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. దేశంలోని రైతులు, మత్స్యకారుల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం" అని అన్నారు.

## నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

## కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

(మొదటి పేజీ తరువాయి)

ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

## వైసిపి నేతలపై పోలీస్ కేసు

**కడప,వఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)**వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని ఎంపీడీవోకు కొంతమంది ఫిర్యాదు చేశారు. పులివెందులలో నిన్న జరిగిన ఘర్షణకు సంబంధించి తెలుగుదేశం వైసీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. టీ-డీపీకి చెందిన నలుగురు నేతలతో పాటు- మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన ఇద్దరు నేతలతో పాటు- మరికొందరిపై పులివెందుల పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం నగరంలోని ఫిషింగ్ హార్బర్ ఏరియాలో గురువారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది.ఫిషింగ్ హార్బర్ ఏరియాలోని హిమాలయ బార్ దగ్గర గురువారం సాయంత్రం ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పేదలకు మెరుగైన వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంౖ కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసుపై ఎస్పీతో సునీత భేటీ

### • నిందితుల బెయిల్ పిటిషన్ రద్దుపై చర్చ

**కడప,**ఎమాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత దంపతులు కడప ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి సునీత, రాజశేఖర్‌రెడ్డి వివరించారు. సుప్రీంకోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశమయ్యారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు. జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తొస్తోంది. గొడ్డలిపోటుతో వివేకా పడి ఉంటే అప్పుడు గుండెపోటు అని చెప్పారు. గతంలో తెదేపా నేతలు చంపారని నమ్మబలికారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు- సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు. ఇప్పుడు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ అదే జరుగుతోంది. మా బంధువు సురేశ్‌పై అవినాష్ అనుచరులు దాడి చేయించారనే అనుమానముంది. ఆరేళ్లుగా వివేకా హత్య కేసుపై పోరాడుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలని సునీత అన్నారు.

## చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ధి చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు- బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీల ను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరిం పులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీ-డీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలక శాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం.' అని సీఎం అన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరిలో ఏర్పాటు- చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు- రుణాలు ఇచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం. చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు- ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మి నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య గారిని పద్మశాలీ కార్పోరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్‌గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎమ్ఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని పద్మశాలీలకు తెలియ జేస్తున్నానని అన్నారు. చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు-చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారు చేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు కి అందజేశారు. బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీ-డీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీ-డీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు-న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్లు- ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ-సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందు కు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు.ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

## పులివెందుల రౌడీయిజం పెరిగింది

### తిరుపతి ఘటనపై చర్యలకు మంత్రి అనగాని ఆదేశం

**అమావతి,ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** పులివెందుల ప్రజలు రౌడీయిజం మాకు వద్దని కూటమి ప్రభుత్వం వైపు నడుస్తున్నారని మంత్రి అనగాని అన్నారు. ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించామన్నారు. బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నేతలు పవన్ అనే యువకుడిని దారుణంగా కొట్టారు.. గతంలో కూడా డాక్టర్ సుధాకర్, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు అని ఆరోపించారు. దాడి చేసినా వైసీపీ నేతలు అనిల్ రెడ్డి, జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దాకున్నారు.. భూమన ఇంట్లో ఉంటే వారిని పోలీసులు అరెస్టు చేశారు అని మంత్రి అనగాని పేర్కొన్నారు. అయితే, దళితులపై వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూమన అనుచరులు ప్రజలపై దాడులు చేస్తున్నారు.. ఒక దళిత యువకుడ్ని బంధించి కొట్టారు.. పవన్ ఏం అయ్యాడో.. ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి ఏర్పడింది.. పవన్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు అని చెప్పుకొచ్చాడు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
శుక్రవారం 8 ఆగస్టు 2025

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న రాయికల్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు కోడిపెల్లి ఆంజనేయులు




**రాయికల్ రురల్ ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)**

రాయికల్ మండలం బోర్నపెల్లి గ్రామంలో కుంబాల రాజవ్వ మోత్కూరి లక్ష్మి గార్ల ఇందిరమ్మ ఇండ్లకు కోడిపెల్లి అంజనేయులు గారి ఆధ్వర్యంలో ఈ రోజు ముగ్గు పోయాడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు కోడిపెల్లి ఆంజనేయులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉప్పు లక్ష్మన్ రాగుల సత్యం... నాయకులు రాజు జలపతి వెంకటి సెక్రెటరీ నరేష్ కారోబార్ రాకేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి- ఏ.బి.వెంకటేశ్వరరావు కు ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి.

**పాములపాడు ఆగస్టు 7 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తదితర రాయలసీమ ప్రాజెక్టులను సందర్శించడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి- ఏ.బి.వెంకటేశ్వరరావు కు నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే-తోగూరు.ఆర్థర్ ఉత్తర్వుల మేరకు కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, మండల నాయకులు ఎం.తిరుపతయ్య, తదితరులు శాలువాకప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షావలి, నాయకులు తిరుపతయ్య, తదితర నాయకులు మాట్లాడుతూ మాజీ ఐపీఎస్ అధికారి అయిన ఏబి.వెంకటేశ్వరరావు పోలీస్ శాఖలో అనేక పదవులు నిర్వహించడం జరిగిందన్నారు. పదవి విరమణ తర్వాత ఆయన ప్రజల సేవ చేయాలనే ఉద్దేశంతో మన రాయలసీమ రైతులతో కలిసి, బానకచర్ల



క్రాస్ రెగ్యులేటర్, తదితర ప్రాజెక్టులను సందర్శించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి-ఏబి.వెంకటేశ్వరరావు పోలవరం, భానకచర్ల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ప్రయోజనాల కొరకే తప్ప ఇది రాయలసీమకు ఏమాత్రం లబ్ది చేకూరదని ఆలోచనాపరులు వేదిక నాయకులు విశ్రాంత ఐపియస్ అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. రాయలసీమలో ప్రాజెక్టులు, నీటి లభ్యత క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకోవడానికి మూడు రోజుల పర్యటనలో భాగంగా మల్యాల, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాలు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తెలుగుగంగ ప్రాజెక్టులను సందర్శించడమైనది. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా. దశరథరామిరెడ్డి, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మినారాయణ, రైతుసేవా అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సామాజికవేత్త జొన్నాలగడ్డ.రామారావు, సిపిఐ నాయకులు రామాంజనేయులు రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పాల్గొన్న ఇటిక్యాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు




**రాయికల్ రురల్ , ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో పెద్దలు, గౌరవనీయులు అయిన జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈరోజు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరైన బాలే రజిత గారి ఇంటికి భూమీ పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏలేటి జలంధర్ గారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి ,మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి గారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,ఆదిరెడ్డి, శేఖర్, గంగాధర్, బుల్లెట్ రాజారెడ్డి, స్వామి, రాజరం, బాలే లక్ష్మణ్, హనుమాన్లు,ముత్తయ్య,నారాయణ, రాజారెడ్డి, అంతడుపుల లక్ష్మణ్, విష్ణు, ప్రణయ్, గంగారెడ్డి, రాజేందర్, సెక్రెటరీ రాజేష్,కరోబార్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నం "చేనేత" కళ...!




**రాయికల్ పట్టణం. ఆగస్టు 07( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం అన్నారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి..మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు.ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మ్యాకల కాంతారావు,గాజంగి అశోక్,బొమ్మ కంటి గోపాల్, సభ్యులు మచ్చ నారాయణ,మామిడాల లక్ష్మీనారాయణ,వాసం స్వామి,దాసరి గంగాధర్,దిలీప్,లక్ష్మీనారాయణ,ప్రభాకర్,గంగన్న,మధు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నావంద్గి లో భారీ వర్షానికి కూలిన ఇల్లు

### ఎస్సి కమిటీ హాల్ లో పునరావాసం

### ఇంటి నిర్మాణానికి సహాయం చేయాలనీ కోరుతున్నా బాధితులు




**బషీరాబాద్ ఆగష్టు 07(రిపబ్లిక్ న్యూస్)**బషీరాబాద్ మండల్ నావంద్గి లో గురువారం కురసిన భారీ వర్షానికి నావంద్గి గ్రామానికి చెందిన బసమ్మ, నక్షత్రమ్మ, నక్క సావిత్రమ్మ లకు చెందిన ఇల్లు కూలిపోవడం జరిగింది. దింతో వారికీ ఉండడానికి నివాసం లేక ఎస్సి కమిటీ హాల్ లో జీవనం కొనసాగిస్తున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూలి చేసుకొని జీవనం కొనసాగుస్తున్నాం అని, కొన్ని సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయమని ఈ పరిస్థితి లో మళ్ళీ ఇల్లు నిర్మించుకునే స్థోమత లేదని, ప్రభుత్వ అధికారులు, ప్రజా నాయకులు పెద్ద మనస్సు తో తోడుగా ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని లేని పక్షం లో గృహ నిర్మానికి ఆర్థికంగా సహాయం చేయాలని కోరుతున్నారు.

## భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి: ఆర్డీవో పాండు

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 08రిపబ్లిక్ న్యూస్**

అందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆర్డీవో పాండు పాల్గొన్నారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను గురువారం ఆదేశించారు. షాహిద్ నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా రీ సర్వే కోసం ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం

### ఐసీడీఎస్ సీడీపీఓ కే.మనమ్మ

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే.మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ కే.మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో



ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే.మనమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుందని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయని, పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ పట్టణంలోని సమస్య లపై సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్.




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 08రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో పలు సమస్యలపై ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ని కలిసిన న్యాయవాది, ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం లో రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సబ్ కలెక్టర్ ఉమహారతి కి విన్నవించారు. వెంటనే మారమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, లేని పక్షం లో ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం తడ్కల్ మండల అధ్యక్షులు లాల్ కుమార్, ఉపధ్యక్షులు అంజి, గంగారాం, రాజు, సాయిలు, డేవిడ్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పనుల ఆలస్యం కారణంగానే బిల్లుల ఆలస్యం

### - మురళీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ చెన్నూరు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**
**ఆగస్టు 07. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**

చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు అభివృద్ధి పనులు ఆలస్యం అయిన కారణంగానే పలువురు కాంట్రాక్టర్లకు బిల్లుల మంజూరు ఆలస్యం అయిందని గురువారం రోజున మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను ఆలస్యంగా పూర్తి చేసిన ఓ కాంట్రాక్టర్ బుధవారం రోజున కార్యాలయానికి వచ్చి తమ పట్ల దురుసుగా ప్రవర్తించాడని, నిజానికి అతను పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబందించిన ఫైలు తన వద్దకు 5రోజుల కిందతే సిబ్బంది తీసుకువచ్చారని, ఫైలు పూర్తిగా పరిశీలించకుండానే బిల్లులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్ ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదని, ఇది కేవలం కాంట్రాక్టర్ మున్సిపాలిటీ ప్రతిష్టకు భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతో మాత్రమే అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నాడని, అతను పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబదించిన నివేదికలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే బిల్లులు మంజూరు చేసి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని మురళీకృష్ణ తెలిపారు.

## అంత్యక్రియలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 08రిపబ్లిక్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి సంబంధించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల దుర్గయ్య గారి సతీమణి మరణించినందున అంతక్రియలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి.శంకర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు , లింగారెడ్డి మాజీ ఎంపీటీసీ. రాఘపతి రెడ్డి మాజీ సర్పంచ్. రాధాకిషన్ , చరణ్, జింకల వెంకటేశం. మిస్కిన్. కిష్టయ్య. జాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కారుకూరి నర్సయ్యను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ కారుకూరి నర్సయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికెల్ల నరేష్, జాగర్ల మహేష్, దుంపేట రమేష్, పూదరి నర్సయ్య, గుండవేణి రాజలింగం, బోయినపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనం అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 08రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం లో కంగ్టి మండలం తుర్కవద్గావ్ గ్రామానికి చెందిన కింది దొడ్డి సోపన్ కుటుంబం, దురదృష్టవశాత్తు పదిరోజుల క్రితం గృహపతి మృతి చెందడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషమ పరిస్థితిని గమనించిన లిజిఎంఆర్ ఫౌండేషన్, మానవతా దృక్పథంతో స్పందించింది.

ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ సూచనల మేరకు, వారి మార్గదర్శనంలో జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఆ కుటుంబానిక నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ టీం అనుముల తుకారాం ఉమాసింగ్ రవి సింగ్ నరేష్ గౌతమ్ శోభన్ సభ్యులు సాగర్ సూర్యకాంత్ గ్రామ యువకులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ దేవరాయలు వారి 516 వ పట్టాభిషేకం మహెూత్సవ కార్యక్రమంలో సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)**



విజయవాడ, శ్రీ బాలాజీ పుష్కర ఘాట్ నందు రాయలసేన టీమ్ వారి అధ్వర్యంలో కుల, మతాల కు అతీతంగా ఏర్పాటు చేసిన దక్షిణ భారత చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు వారి 516 వ పట్టాభిషేకం మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు మంచి పరిపాలనాదక్షుడు అని, 1509 నుండి 1529 వరకూ శ్రీకృష్ణదేవరాయలుగా మంచి పరిపాలన అందించారని, రాజ నీతిజ్ఞుడుగా, కవిగా శ్రీకృష్ణదేవరాయలు పేరు ప్రఖ్యాతులు గడించారని అన్నారు. తెలుగుభాష సంస్కృతి పరిరక్షణకు ఎనలేని సేవలు అందించారని, నేటి విద్యార్థులకు చరిత్ర, సంస్కృతి పై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అన్నారు. తిమ్మరుసు మంత్రిగా, అల్లసాని పెద్దన్న, తెనాలి రామకృష్ణ మొదలగు ఎనిమిది మంది దిగ్గజాలతో భువన విజయాన్ని చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసేన ప్రతినిధులు పోరుమామిళ్ల ఈశ్వర్, ఆకుల శ్రీనివాసరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ కృష్ణా పెన్నా మహిళా రీజనల్ కో-ఆర్డినేటర్ రావి సౌజన్య, జనసేన పార్టీ నగర నాయకులు తిరుపతి అనూష, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ మల్లెపు విజయ లక్ష్మి, జనసేన నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, ఉమ్మడి జిల్లా సెక్రెటరీ బంద్రెడ్డి రవి, జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ నాయకులు తిరుపతి సురేష్, అనూష, రుద్ర శేఖర్ నాయుడు జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షు లు కామళ్ల సోమనాథం, పండలనేని గోపాల్, ఉమ్మడిశెట్టి కృష్ణతో పాటుగా రాయలసేన టీమ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురు తెదేపా నేతలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు కేతవీరునిపాడు గ్రామంలో పలు వార్డులలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం కూటమి నేతలతో కలిసి పర్యటించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ మేరకు గ్రామంలో ఇటీవల కాలం లో అనారోగ్య సమస్యలచే హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకొను చున్న తెదేపా నేతలైన కొలగాని రోజా, బేధం వెంకట నరసమ్మ పాతకోటి బుజ్జి లను వారు స్వగృహంలో కలుసుకొని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవము అవగాహన కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)**ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవము ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే శ్రీరామరక్ష, పిల్లలకు తల్లిపాలు త్రాగించటం వలన పిల్లలకు ఎటువంటి రోగాలు దరిచేరవని ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఆనందంగా ఎదుగుతారని తెలిపారు. అనంతరం బిడ్డ ఎదుగుదలకు సహకరించిన తల్లులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నందిగామ లక్ష్మీ భార్గవి, లింగాలపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే కామేశ్వరి, భిక్షాలు, అంగనవాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## రామకృష్ణమరాజుని పరామర్శించిన లక్ష్మీపతి రాజు

**పుంగనూరు ప్రతినిధి, 07 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



సోమల మండలం ,ఆవులపల్లి గ్రామపంచాయతీ ,కొత్తూరులో ఏనుగుల దాడిలో మరణించిన రామకృష్ణ మారాజు కుటుంబాన్ని పరామర్శించిన చౌడేపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిరాజు లక్ష్మణ రాజు. ఆయన మాట్లాడుతూ వీరికి జరిగిన అన్యాయం ఇంకొక్కరికి జరగకూడదని, ఇలా ఏనుగుల దాడిలో ఎన్నో కుటుంబాలు తమ వారిని కోల్పోయారని, కాబట్టి ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు పట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి నిత్యవసర సరుకులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో సింగల్ విండ అధ్యక్షుడు పగడాల హరిరాయల్ , నాయకులు కార్తీక్ , వేణుగోపాల్ నాయుడు, నాగరాజు రెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి ఆర్ డి ఏ పీడీ ల పర్యటన

**పుంగనూరు ప్రతినిధి, 07 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలపై విజయనగరం జిల్లా పిడి శ్రీనివాసులు మరియు చిత్తూరు జిల్లా పిడి శ్రీదేవి పరిశీలించారు. చౌడేపల్లి మండలంలోని స్వయం సహాయక సంఘాల చేపట్టిన కార్యక్రమాలపై అధ్యయనం చేశారు ఇందులో భాగంగా ఖాన్ సాబ్ మిట్టలో బిస్కెట్లు తయారీ పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించే విధంగా చేతనందిస్తుందన్నారు. అలాగే చారాల గ్రామంలోని పంచలోహ విగ్రహాల తయారీ అదేవిధంగా షికారి పాలెం లో ప్లాస్టిక్ ఉపయోగించే బొమ్మలు తయారీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుబ్రహ్మణ్యం, సీసీలు నాగరత్న, రమేష్, శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు టెంకాయలు, పార్కింగ్‌కు వేలం



**పెద్దేముల్ జూలై 07(రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని తట్టేపల్లిలో ఈనెల 9వ తేదీన టెంకాయలు, పార్కింగ్‌కు వేలం ప్రకటన నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ఛైర్మన్ ఉడువాల వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రావణమాసం చివరి సోమవారం నిర్వహించే జాతరలో భాగంగా ఆలయంలో టెంకాయలు, పార్కింగ్ వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగలవారు రూ.1000 డిపాజిట్ చెల్లించి వేలం ప్రకటనలో పాల్గొనాలని కోరారు.

## సృజన ఫౌండేషన్ 8వ బ్యాచ్ కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)**

నందిగామ పట్టణంలోని చైతన్య కాలేజ్ సమీపంలో సృజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8వ బ్యాచ్ కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రం గురువారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, కూటమి నాయకులతో కలిసి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా సృజన ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజంలో వారు చేస్తున్న సామాజిక సేవల గురించిసౌమ్య విశేషంగా ప్రశంసించారు. సృజన ఫౌండే షన్ గత కొన్నేళ్లుగా నిరంతరం సమాజంలోని నిరుపేద అవకాశాలు లేని వర్గాలకు చెందిన మహిళల సాధికారత కోసం కృషి చేస్తోంది. కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు టైలరింగ్ శిక్షణ అందించడం ద్వారా వారిని ఆర్థికంగా స్వావలంబనగా తీర్చిదిద్దడం ఈ సంస్థ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు వందలాది మహిళలు శిక్షణ పొంది, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకున్నారు. ప్రారంభోత్స వంలో మాట్లాడుతూ తంగిరాల సౌమ్య, "సృజన ఫౌండేషన్ చేస్తున్న సామాజిక సేవలు



అభినందనీయం. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేయడం ఈ సంస్థ యొక్క గొప్పతనం. ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం మహిళలకు కేవలం నైపుణ్యం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా అందిస్తుంది," అని అన్నారు. ఈ కార్యక్రమం సమాజంలో ఆర్థికం గా వెనుకబడిన మహిళలకు స్వావలంబన దిశగా ఒక మహత్తరమైన అడుగు అని ఆమె పేర్కొన్నారు. సృజన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ 8వ బ్యాచ్‌లో శిక్షణ పొందే




మహిళలకు ఆధునిక కుట్టు యంత్రాలు, డిజైనింగ్ టెక్నిక్‌లు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్‌లతో పాటు, స్వయం ఉపాధి కోసం అవసరమైన మార్గదర్శనం మరియు సహాయం కూడా అందించనున్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ పరిశీల కులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, స్థానిక కూటమి నాయకులు, సృజన ఫౌండేషన్ సభ్యులు, శిక్షణ పొందే మహిళలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సృజన ఫౌండేషన్ యొక్క ఈ సేవా కార్యక్రమం నందిగామ పట్టణంలో మహిళా సాధి కారతకు ఒక కొత్త అధ్యాయాన్ని రాస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లాలో సమృద్ధిగా ఎరువులు, పురుగుమందులు

**- కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా నిరంతర పర్యవేక్షణ - అవకతవకలకు తావులేకుండా ముమ్మర తనిఖీలు**
**- నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో ఖరీఫ్ పనులు ముమ్మ రంగా సాగుతున్న నేపథ్యంలో సమృద్ధిగా ఎరువులు అందు బాటులో ఉన్నాయని కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం, నున్నలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్‌ను సందర్శించారు. రైతులకు ఎరువుల సరఫరా స్థితిగతులను పరిశీలించారు. ఈ-పోస్ మెషీన్ పనితీరును పరిశీలించడంతో అందుబాటు లో ఉన్న ఎరువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మూడు నాలుగు నిమిషాల్లోనే ఈ-పోస్ ద్వారా బయోమెట్రిక్ ధ్రువీకరణ తో ఎరువులు సరఫరా చేస్తుండ టంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారమే మరో లోడ్ ఎరువులు వచ్చాయని. ఎరువులు పరంగా ఇబ్బంది లేదని తెలిపారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ శ్రీరామ ఎంటర్‌ప్రైజెస్ ఎరువులు, పురుగుమందులు, విత్తనాల దుకాణాన్ని, గోదామును తనిఖీ చేశారు. ఫిజికల్, ఆన్‌లైన్ రికార్డులతో పాటు లావాదేవీ లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడు తూ జిల్లాలో 5,403 మెట్రిక్ టన్నుల యూరియా, 2,251 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,052 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 2,310 మెట్రిక్ టన్నుల ఎస్-ఎస్‌పీ, 12,292 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్. ఇలా మొత్తం



23,310 మెట్రిక్ టన్నులు ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని. ఇష్ట మొచ్చినట్లు వినియోగించవద్దని రైతులకు సూచించారు. నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలున్నా యని. నానో యూరియా, నానో డీఏపీ వంటి వాటిని ఉపయోగిం చడం వల్ల పంట నాణ్యత, ఉత్పత్తి పెరగడంతో పాటు నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుంటుంద న్నారు. సంప్రదాయ ఎరువుల కంటే తక్కువ ధరలోనే ఇవి లభ్యమవుతాయని, చాలా తేలిగ్గా స్ప్రే చేయొచ్చని వివరించారు. ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను



అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించే దుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని, వదంతులను నమ్మవద్దని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కె.నాగమల్లిక తదితరులు ఉన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**

**అనంతపురం జేఎన్టీయూ, ఆగస్టు 7( రిపబ్లిక్ న్యూస్):**

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వలక్ష్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ చైర్మన్, డైరెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు. గురువారం అనంతపురం జేఎన్టీయూ లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రంలో బోర్డు సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా హబ్ ద్వారా చేపట్టవలసిన పనులపై ముందస్తు ప్రణాళిక రూపొందించేందుకు సలహాలు,సూచనలు ఇవ్వవలసిందిగా బోర్డు సభ్యులను కోరారు. అలాగే ఇన్నోవేషన్ హబ్ మరియు పారిశ్రామిక రంగ అభివృద్ధికి బోర్డ్ డైరెక్టర్లు తగినంతగా సహకరించాలని కోరారు.అనంతరం అజెండా మేరకు పలు అంశాలను చర్చించి ఆమోదించారు. అలాగే హబ్ - స్పోక్ సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నోవేషన్ సెంటర్ నిర్వహణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక బాధ్యత కింద పారిశ్రామిక సంస్థల ద్వారా నిధులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. స్కిల్స్ డెవలప్మెంట్ ఇన్నోవేషన్, స్టార్టప్స్, ఫెసిలిటేషన్ కేంద్రంగా ఈ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు ఎంతగానో దోహద పడనున్నదన్నారు. ముఖ్యంగా యువతకు ఆసక్తి ఉన్న రంగాలలో సరైన దిశా నిర్దేశం చేయడం,వారికి తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇన్చార్జి కలెక్టర్ పేర్కొన్నారు. అంతేగాక సామాజిక వ్యాపారం, గ్రామీణ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వాణిజ్య వేత్తలకు శిక్షణఈ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్టార్టప్లను ఏర్పాటు చేసి ఇందులో తయారీ



సాంకేతిక వ్యవసాయ అనుబంధ రంగాలు, సోలార్ ఎనర్జీ ఇండస్ట్రీలలో ఎక్కువగా యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలు ఉంటుందన్నారు. ఈ స్టార్టప్ నుండి నిర్దేశించిన పెట్టుబడులు సమీకరిస్తూ మహిళలకు, యువతకు నైపుణ్యం కలిగిన వారికి ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందన్నారు. స్టార్ట ప్ లతో రానున్న రోజుల్లో వేలాది ఉద్యోగాలను కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఒక స్టార్టప్ నెలకొల్పడం వల్ల ఈ హబ్ కీలక పాత్ర పోషిస్తుందని భావించాలన్నారు.ప్రస్తుతం శాశ్వత ప్రాంగణం అందుబాటులోకి వచ్చేంతవరకు మౌలిక వసతులు కల్పించేందుకు కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఇన్నోవేషన్ టాస్కోర్స్ గా బోర్డ్ డైరెక్టర్లు సంపూర్ణ సహకారాలు అందించాలని కోరారు. ప్రస్తుతం పలు పారిశ్రామికవేత్తల ద్వారా ఆయా పరిశ్రమలు ప్రమోటర్లుగా సహకారాలు అందించాలన్నారు. అంతకుముందు భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా సీఈఓ తదితర ఉద్యోగ సిబ్బంది నియామకాలు, ఆర్థిక వనరుల సేకరణ, వ్యయ ఖర్చులు, ల్యాబ్ లు ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న జేఎన్టీయూ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న విద్యార్థులకు రతన్ టాటా



ఇన్నోవేషన్ హబ్ పై అవగాహన కార్యక్రమాల చర్యలు తీసుకోవడంపై నిర్ణయించి సమావేశంలో ఆమోదించారు. ఈ కేంద్రంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, కళాశాలల విద్యార్థులకు సలహాలు,సూచనలు అందించేందుకు సచివాలయసిబ్బందిని ఉప నియామకాలు చేసుకొని వారికి శిక్షణ ఇచ్చి ఇన్నోవేషన్ హబ్ పై అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ బోర్డు డైరెక్టర్లు కనకారావు, పి. కె. మురుగన్( జే ఎస్ డబ్ల్యూ) అనంతపురం జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం కివాడే, యోగేష్ ఇందివర్ (భారత్ ఫోర్డ్) నవీన్ శర్మ (రేమండ్) స్కిల్ డెవలప్మెంట్ నోడల్ అధికారి ప్రతాపరెడ్డి, కంపెనీ సెక్రటరీ వెంకటేష్ దబ్బర, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, కియా ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబురాలు

**ఆదిలాబాద్ ప్రజా రిపబ్లిక్ న్యూస్ (ఆగస్టు 07)**

ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రగతి పాఠశాలలో, ఆధ్వర్యంలో ముందస్తు గా రాఖీ పండుగ సంబురాల ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీ కట్టుకొన్నారు. నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమిద్దరం కలిసి దేశానికి రక్ష, సమాజానికి రక్షా అని ఒకరినొకరు చెప్పు కుంటూ రాఖీ కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో



ప్రగతి పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రవీణ్ మాట్లాడుతూ..రాఖీ చాలా ప్రాచీ మైన పండుగని, పురాణాల ప్రకారం, శచీదేవి -



ఇంద్రునికి, ద్రౌపదీ-కృష్ణునికి రాఖీ కట్టా రన్నారు. అన్న చెల్లెల్ల, అక్కా- తమ్ముళ్ళ



అనుభందానికి ప్రతీ కగా రాఖీ పండుగను జరుపు కుంటారన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నాలుగు గ్రామాల ప్రజలు బి ఆర్ ఎస్ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నాము .
- గత ప్రభుత్వంలో రైతుబంధు తప్ప మరొక అభివృద్ధి కాలేదు - షేక్. ఇమామ్ .




**సిరికొండ 07 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీగా చేరికలు జరిగాయి. గత నాలుగు రోజుల కిందట జరిగిన కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండలం విస్తృతస్థాయి సమావేశంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు. ఆ సమావేశంలో మాటలు విన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, పేదవారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, ఆదివాసుల కొరకు జీవో 49 రద్దు కానీ, ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాలంలో రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు,మహిళలకు ఫ్రీ బస్సు కానీ, రైతులకు



రైతు భరోసా కాని, ఇలాగ అనేక సంక్షేమ పథకాలు చూసి మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, నారాయణపూర్,నేరడిగొండ,జెండాగూడ,రాజులగూడ, గోధుమల్ల, గ్రామాల ప్రజలు యువకులు 20 నెలల్లోనే ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో ఇంకా బాగా చేస్తుందని నమ్మకంతో పార్టీలో చేరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్ ఆధ్వర్యంలో వారిని కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లిఅరక భూమేష్, సిడం జైవంత్, కుంరం రాము, అరక సూర్యబాన్, సిడం రవీందర్, సిడం జనార్దన్, పార్టీలో చేరారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కుంరం .చంద్రకళ రఘురామ్, సీనియర్ నాయకులు షేక్.ఇమామ్, ఆత్మ డైరెక్టర్ జింక. మల్లేష్ కంచం.లక్ష్మణ్,మాజి సర్పంచ్ పెందూర్. అనిల్, మండల మైనార్టీ చైర్మన్ ఎండి.రంజాన్,రషీద్, ప్రేమ సింగ్ బీరసబ్, బొడ్డు నారాయణ, జెల్ల భీమన్నా,ఆఫీజ్ శాప్పి.తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి కి బెయిల్ రావాలని
# పలు ఆలయాలలో అభిషేకాలు




**పుంగనూరు ప్రతినిధి, 07 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)** ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఈ మధ్యకాలంలోనే మద్యం కేసులో అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఆయనకు బెయిల్ రావాలని దుర్గసముద్రం పంచాయతీ నాయకులు మరియు మండల నాయకులు అందరూ కలిసి దుర్గసముద్రం పంచాయతీ బూటకపల్లి కొండమీద శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో అభిషేకం చేశారు. అలాగే గడ్డంవారిపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు గిరిబాబు ఆధ్వర్యంలో చౌడేపల్లి లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల అధ్యక్షులు నాగభూషణంరెడ్డి, జడ్పిటిసి సభ్యులు దామోదర్ రాజు, మాజీ బోయకొండ చైర్మన్ మిద్దిన్టి శంకర్ నారాయణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మాజీ సింగల్ విండ్ అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎస్ పవన్ కుమార్, నున్న భాస్కర, రమేష్ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, షమీ, చౌడేపల్లి మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయలు వారి 516 వ పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమం

## మన అసోసియేషన్ అధ్యక్షులు అరిగెల మనోహర్



**అనంతపురం ఎస్ కే యూ, ఆగస్టు 07(రిపబ్లిక్ న్యూస్):** రాయల వారి 516 వ పట్టాభిషేకం మహోత్సవం సందర్భంగా రాష్ట్ర బలిజ కాపు నాయకులు, మన అసోసియేషన్ అధ్యక్షులు అరిగెల మనోహర్ గురువారం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ లోని రాయలవారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరిచారు.ఈ సందర్భంగా అరిగెల మనోహర్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణదేవరాయలు మంచి పరిపాలనాదక్షుడు అని అన్నారు.రాయలు వారు 21 సంవత్సరాలు దక్షిణ భరతదేశాన్ని ప్రజారంజకంగా పరిపాలించాడనీ భువన విజయం అనే సభా భవనాన్ని నిర్మించి, హిందూధర్మ, సంసృతులను రక్షించి,అభివృద్ధి చేసాడన్నారు. సామాజిక జనజీవనం సుఖంగా సాగేలా పరిపాలించి జీవితాన్ని సార్థకం చేసుకున్న మహామనిషి అని కొనియాడారు. శ్రీకృష్ణ దేవరాయలుగా మంచి పరిపాలన అందించారని, రాజనీతిజ్ఞుడుగా, కవిగా శ్రీకృష్ణదేవరాయలు పేరు ప్రఖ్యాతులు గడించారని అన్నారు. తెలుగుభాష సంస్కృతి పరిరక్షణకు ఎనలేని సేవలు అందించారని, నేటి విద్యార్థులకు చరిత్ర, సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. తిమ్మరుసు మంత్రిగా, అల్లసాని పెద్దన్న, తెనాలి రామకృష్ణ మొదలగు ఎనిమిది మంది దిగ్గజాలతో భువన విజయాన్ని చేపట్టారని తెలిపారు.కృష్ణరాయలను తెలుగు ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకరుగా అభిమానిస్తారన్నారు. ఆంధ్ర భోజుడుగా, సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా ఆయన కీర్తించబడినాడన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ విద్యార్థి, యువత, పలువురు మిత్రులు పాల్గొన్నారు.

# మా వారసత్వ భూమి కాపాడండి
# మా చిన్నాన్న వాళ్ళ నుండి మా ప్రాణాలు కాపాడండి

**- చంద్రబాబు నాయుడుని ఆశ్రయిస్తాం : బాధితుడు ఆర్ముగం**

**రిపబ్లిక్ న్యూస్ శాంతిపురం ఆగస్టు 7**
మహారాజ రాజశ్రీ గౌరవనీయులైన కుప్పం ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నమస్కరించి రాయు విన్నపం.
విషయం: మా నాన్నగారి వారసత్వ భూమిని మా చిన్నాన్న వాళ్ళ నుండి కాపాడి, మా ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా వినతిపత్రం.నేను %శి%ఆర్ముగం-65%రి%,రెడ్లపల్లి గ్రామం కొల్లమడుగు పోస్ట్, శాంతిపురం మండలం, చిత్తూరు జిల్లా కు చెందినవాడను. మా నాన్నగారి వారసత్వంగా వచ్చిన / భూమిని మా చిన్నానకుటుంబ సభ్యులు,కుమార్ నారాయణమ్మ సభ్యులు బలవంతంగా ఆక్రమించడంతోపాటు, మాకు తూతూ మంత్రంగా భూమి ఇచ్చి, మోసం చేసి నకిలీ డాక్యుమెంట్స్ వారి పేరు మీదే చేయించుకున్నారు, ఇదేంటని ప్రశ్నిస్తే వారందరూ చేరుకొని మా పైన ముక్కుముడిగా దాడి చేసి మా కూతురుని మురుగమ్మ బలవంతంగా కొట్టడం



ప్రయత్నం చేశారు. ఈ జరిగిన సంఘటనలు పైన సుమారు ఐదు సంవత్సరాలు నుండి,రాళ్లు బూదుగురు పోలీస్ స్టేషన్ చుట్టూ, మరియు, ఊరిలో ఉన్న పెద్ద మనుషులకు పలుమార్లు విన్నవించిన వీరు నుండి మాకు ఎటువంటి న్యాయం జరగట్లేదు. మా పైన ఏ క్షణమైన దాడి చేయొచ్చు, బహిరంగంగా చంపేస్తామని బెదిరిస్తున్నారు, దయచేసి గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు అధికారులు స్పందించి మా భూమిని కాపాడి, పిల్లల ప్రాణాలను రక్షించాలని కోరుతున్నాను.ఈ అంశంపై ఈరోజు ఏడో తేదీ,మా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై గారు పిలిపించి, కుమారు ను మందలించడం కూడా జరిగినది అయినా కూడా కుమార్ మార్పు కనబడడం లేదు , ఈ విషయాన్ని పరిశీలించి,ఎటువంటి చర్యలు తీసుకోవాలి అధికారులు,మా చిన్నాన్న వాళ్ళ నుంచి మాకు తీవ్ర భయాందోళన కలిగింది. మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని చేయవచ్చునని అనుమానం ఉంది.కాబట్టి, మా వారసత్వ హక్కును రక్షించడానికి, మా భూమిని మా తరపు తర్వాత కాపాడి, మా ప్రాణాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించవలసిందిగా తలంపించుకుంటూ, గౌరవ ముఖ్యమంత్రి గారు వారి మీద తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్




**అనంతపురము ఆరోగ్యం, ఆగస్ట్ 7(రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వజన ఆస్పత్రి సిబ్బంది, వసతులు, మౌలిక సదుపాయాల కొరత ఇతర అంశాలకు చెందిన నివేదిక మూడు రోజుల్లోపు సమర్పించాలని వైద్యాధికారులను అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు.గురువారం సర్వజన ఆస్పత్రిలో పలు వార్డులను, బాత్రూమ్ లను, ల్యాబ్, తదితర అంశాలను నిశితంగా పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని అసిస్టెంట్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు చికిత్స పొందుతున్న రోగులు వైద్య సేవలు బాగుగా అందుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు, వైద్యాధికారులు జగన్నాథ్, అరుణ, రామ్మోహన్ వారిని పలు విభాగాలలో వసతులను పరిశీలించి మూడు రోజుల్లోపు మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత, ఏఎన్ఎం తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మేడ ఆత్మారాం, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ




**అనంతపురం అర్బన్, ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):** అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ ర్యాలీని నగరంలోని డిఆర్డిఏ కార్యాలయం నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు నిర్వహించారు. గురువారం జిల్లా పర్యాటక అధికారి మరియు నోడల్ అధికారి జయకుమార్ బాబు, మెప్మా పిడి విశ్వజ్యోతి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి, మెప్మా




పిడి మాట్లాడుతూ... అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో తిరంగ ర్యాలీలు నిర్వహించామన్నారు. జిల్లా అంతటా స్వయం సహాయక సంఘాలు తిరంగ మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. తిరంగ రంగు థీమ్ వస్తువుల అమ్మకం, సెల్ఫీ బూత్‌ల ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా పర్యాటక అధికారి, డిఆర్డీఏ పిడి శైలజ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో మహిళా సమాఖ్య కార్యాలయం నుంచి జేఎన్టీయూ ఆడిటోరియం వరకు తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# పార్కుల ఏర్పాటుతో ప్రజలకు మానసిక ప్రశాంతత కలిగిస్తాయి

**అభివృద్ధిలో నియోజవర్గాన్ని నెంబర్ 1 గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా -పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**శ్రీ సత్య సాయి ప్రతినిధి, ఆగస్టు 07(రిపబ్లిక్ న్యూస్):** బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి ట్రస్టు సహకారంతో రూ.1కోటి 10 లక్షలతో ప్రత్యేక నిఘా కెమెరాలు ఏర్పాటుకు సత్యసాయి ట్రస్ట్ ముందుకొచ్చిందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రజల మానసిక ఉల్లాసానికి ప్రశాంతతకు పార్కులు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని చిత్రావతి చెక్ డ్యాం పరివాహక సమీపంలో జాయ్ లూకాస్ జువెలరీ కంపెనీ సహకారంతో కోటి 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసే పార్కు నిర్మాణానికి గురువారం సత్య సాయి సెంట్రల్ కమిటీ సభ్యులు ఆర్జే రత్నాకర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లి సింధూర మాట్లాడుతూ పుట్టపర్తి అభివృద్ధికి తాను ఈ పుణ్యక్షేత్రానికి తొలి మహిళా ఎమ్మెల్యేగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులే ప్రధాన కారణమన్నారు. తాను పుట్టి పెరిగింది కేరళ అయితే అక్కడ ఉన్న సుపరిచయాలతో కేరళకు చెందిన జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి రూ కోటి 20 లక్షలతో పుడా పార్కుల అభివృద్ధికి ముందుకు వచ్చి భాగస్వాములు కావడం ఎంతో అభినందించిన విషయమన్నారు. ఆ సంస్థ చైర్మన్ జాయ్, ఆ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్మాణ పనులను రెండు మాసాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంత వాసులు కూడా సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి తమ వంతుగా ఎంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్టణ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అభివృద్ధిలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు తన శాయ



శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ పార్కులు నిర్మాణం పూర్తయితే పుట్టపర్తి పట్టణంలోని చిన్నపిల్లలకు పెద్దలకు మహిళలకు మంచి వాతావరణం నెలకొని ఎంతో ప్రశాంతతను ఉల్లాసాన్ని కలిగించే విధంగా పార్కులు దోహదపడతాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు స్పందించి సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ కూటమి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జీవోను విడుదల చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు జారీచేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర చిన్న వయసులోనే అత్యంత అద్భుతంగా అసెంబ్లీలో రాష్ట్ర ప్రజల సమస్యల పైన మరియు మహనీయుల ఖ్యాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యేను మాజీమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.పుట్టపర్తి అభివృద్ధిలో పల్లె కుటుంబం వేరు పుట్టపర్తి వేరు కాదని మాజీ మంత్రి స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు కొనసాగిన టిడిపి ప్రభుత్వ హయాంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో పుట్టపర్తిచిత్రావతి నదిపై రూ.15 కోట్ల చెక్ డాం నిర్మాణాన్ని చేపట్టినట్లు గుర్తు చేశారు ఈ చిత్రావతి నది పరివాహక ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. పుట్టపర్తి లో పార్కుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన కేరళ చెందిన జాయ్ లూకాస్ జువెలరీ కంపెనీ యాజమాన్యానికి పుట్టపర్తి ప్రజల తరపున ఎమ్మెల్యే తరపున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నవంబర్ మాసంలో జరిగే సత్య సాయిబాబా 100వ జయంతోఉత్సవాలకు సత్య సాయి ట్రస్టు సహకారంతో ఆ ట్రస్టు సెంట్రల్ సభ్యులు ఆర్జే రత్నాకర్ ప్రత్యేక కృషితో పుట్టపర్తి పోలీసులకు త్వరలో రూ.1కోటి 10 లక్షల వ్యయంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు సత్య సాయి ట్రస్టు ముందుకు వచ్చినట్లు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. సత్యసాయి ట్రస్టు సభ్యులకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున మరియు కూటమి ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులకు ,మరియు సెంటర్ సభ్యులు ఆర్జే రత్నాకర్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాయ్ లుకాస్ కంపెనీ ప్రతినిధి జోయి మాథ్యూ మాట్లాడుతూ, పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహకారంతో పుట్టపర్తి అభివృద్ధికి జాయిన్ లూస్ కంపెనీ భాగస్వాములు కావడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. సత్య సాయి నడయాడిన ఈ ప్రాంతం అభివృద్ధికి తమ వంతు సాయం అందించడం ఆ దేవుడు మాకు ఇచ్చిన వరం అన్నారు. ఇలాంటి అవకాశాన్ని మేము దేవుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు జాయ్ లుకాస్ కంపెనీ ప్రతినిధి జోయి మాథ్యూ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ ,పుట్టపర్తి డి.ఎస్.పి విజయ్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ , ఇరిగేషన్ అధికారులు నాగయ్య ,జమునా భాయ్, సామకోటి ఆదినారాయణ గంగాధర్ నాయుడు పిసి గంగన్న మహమ్మద్ రఫీ సురేష్ చౌదరి, కృష్ణ, మురళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ముర్రుపాలు బిడ్డకు మొదటి వ్యాక్సిన్

### పోతపాలతో అనారోగ్య సమస్యలుంద -ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలు

### వారంపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన








**తాండూరు ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)**
పుట్టిన బిడ్డకు తల్లిపాలు త్రాగించడం ఆ బిడ్డకు మొదటి వ్యాక్సిన్ అని సిడిపిఓ శ్రీలక్ష్మి అన్నారు. ఆగస్టు మొదటి వారంలో అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు విజయవంతంగా కొనసాగాయి. ఇందులో భాగంగా చివరి రోజు తేదీ 7 న తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఆరో వార్డు ఎన్టీఆర్ కాలనీలో గల అంగన్వాడి సెంటర్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడి టీచర్లు, ఆయాలను తల్లితో కలిసి తల్లిపాల ప్రాముఖ్యత పై కాలనీ లో అవగాహన ర్యాలీ, అన్న ప్రాసనా నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను సిడిపిఓ శ్రీలక్ష్మి విచ్చేసి వివరించారు.
ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీలక్ష్మి దూరదర్శన్ తో
మాట్లాడుతూ.... ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తాండూరు డివిజన్ స్థాయిలో ఉన్న 279 అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఈ నెల ఒకటవ తేదీ నుండి నేటి వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడి లో మూడు సెంటర్ల పరిధిలోని గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి 2 సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరక, ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. ముర్రి పాలు తాపించడం బిడ్డకు మొదటి వ్యాక్సిన్ అని అన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్ల వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. 6సంవత్సరాల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని పేర్కొన్నారు.ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈనెల ఒకటి నుంచి ఏడో తేదీ వరకు మండల, గ్రామస్థాయిల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశమన్నారు. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దో హదపడతాయన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయన్నారు. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయన్నారు. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయన్నారు. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అ పోహలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయన్నారు. అలగే రూరల్ సిడిపిఓ సుశీల మాట్లాడుతూ... .తల్లిపాలను అమృతంతో పోలుస్తారన్నారు. లేత పసుపుపచ్చ రంగుతో కూడిన పాలను బిడ్డకు ఇవ్వడం వల్ల పసికందు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతుందన్నారు. ఆరు నెలల పాటు శిశువుకు రోజుకు 12 సార్లు పాలు తాగించాలన్నారు. ఈ పాలు తాగిన పిల్లల్లో స్థూలకాయం వచ్చే అవకాశాలు చాలా తక్కువన్నారు. కొందరు తల్లులు తమ బిడ్డలకు డబ్బా పాలు పడుతున్నారన్నారు. అలా చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు.ఆలాగే అంగన్వాడి టీచర్ తిరుమలమ్మ మాట్లాడుతూ...తల్లిపాలతో బిడ్డకు ప్రోటీన్లు అంది మెదడు వికసించడంతోపాటు శిశువుకు సమతుల్యమైన ఆహారం అందుతుందన్నారు. బిడ్డకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా లభిస్తాయన్నారు. ఈరోజు ఈ కార్యక్రమాన్ని తల్లిలకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మమత మాట్లాడుతూ...పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపటం వల్ల బిడ్డ ఆరోగ్యకరంగా ఎదుగుతారని అన్నారు. ప్రతి తల్లి అపోహలకు వెళ్లకుండా తల్లిపాలను అందించాలని తెలిపారు అదేవిధంగా గర్భిణీ శ్రీలత మాట్లాడుతూ..అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఈరోజు పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో అవసరమో అంగన్వాడి టీచర్లు సిడిపిఓ మేడం వివరించిన తీరు తనను ఆకట్టుకున్నట్టు గా తెలియజేశారు. తల్లిపాలు సాగించడం ఎంతో అవసరం అని తెలుసుకోవడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మమత, టీచర్లు తదితరులు ఉన్నారు

# కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి




**ఆదిలాబాద్ జిల్లా న్యూస్ బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ లో నివాసం ఉంటున్న బోథ్ మాజీ ఏమ్మెల్యే రాథోడ్ బాపురావు చిన్న తమ్ముడు నర్సింగ్ నాయక్ కొద్దిరోజుల క్రితం గుండె పోటుతో స్వర్గస్థులు అయినరు అ విషయం తెలుసుకున్న రాజ్ గొండ్ సేవా సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు విరితో పాటు బోథ్ డివిజన్ రాజ్ గోండ్ సేవా సమితి అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావ్ బోథ్ మండల సర్మేడి ఆడేం భీంరావ్ రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ అధ్యక్షులు తోడషం గోపాల్ కనక అమృత్ రావ్ మండడి మోహన్ గోడం రమేష్ మాడవి మారుతీ ఆత్రం దేవరావు పంద్రం సోనేరావు తదితరులు వున్నారు

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

### - అంబారిపేటలో తల్లిపాల వారోత్సవాలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07 ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామ అంగన్ వాడి కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆశా వర్కర్ జాడి లక్ష్మి బిడ్డకు తల్లిపాల విశిష్టత గురించి పాట రూపంలో పాడి బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు పాలిస్తే శరీరంలో మార్పులు వస్తాయనే అపోహలు వీడనాడాలని, తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని, తల్లిపాలతో పాటు పిల్లలకు ఆరు మాసాలు కాగానే నాణ్యమైన పౌష్టికాహారం రెండు సంవత్సరాలు దాకా అందించాలని జాడి లక్ష్మి సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి మాట్లాడుతూ తల్లిపాలతో పాటు పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. అలాగే పిల్లలు బయటి తినుబండారాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుదేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి, ఆశా వర్కర్లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ, అంగన్ వాడి కార్యకర్తలు కందుకాల గౌరీ మణి, ఎండి. జహేదా, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిచ్చి మొక్కల తొలగింపు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఇచ్చోడా మండలం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పిచ్చి మొక్కలు అధికముగా పెరిగినందున గ్రామ అభివృద్ధి కమిటీ ఇచ్చోడ ఆధ్వర్యంలో పిచ్చి



మొక్కలను తొలగించడం జరిగింది ఇట్టి కార్యక్రమము నందు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెరుమండ్ల నారాయణ ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ మాట్లాడుతూ కళాశాలలో ఒక్కరు కూడా అటెండర్ లేనందున ఇబ్బంది పడుతున్నారు మరియు తాగునీటి వసతిని ఏర్పాటు చేసి మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరిచినట్లయితే విద్యార్థులు కళాశాల వాతావరణంలో ప్రశాంతమైన విద్యను అభ్యసించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు కావున నూతనంగా వచ్చిన కళాశాలను స్వాగతిస్తూ ప్రభుత్వమే దీనికి అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాలని పిల్లల భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపక బృందం గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు గుమ్మడి భీమిరెడ్డి సామాజిక కార్యకర్త నిమ్మల సంతోష్ రెడ్డి మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సలహా సభ్యులు కొల్లూరి చంద్రశేఖర్ సామాన్ పెల్లి సుదర్శన్ పిల్లి నరేష్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### - కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నాము .

**సిరికొండ 07 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారీగా చేరికలు జరిగాయి. గత నాలుగు రోజుల కిందట జరిగిన కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండలం విస్తృతస్థాయి సమావేశంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు. ఆ సమావేశంలో మాటలు విన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, పేదవారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, ఆదివాసుల కొరకు జీవో 49 రద్దు , ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాలంలో రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు,మహిళలకు ఫ్రీ బస్సు కానీ, రైతులకు రైతు భరోసా కాని, ఇలాగ అనేక సంక్షేమ పథకాలు చూసి మేము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని,నారాయణపూర్,నేరడిగొండ,జెండాగూడ, రాజులగూడ, గోధుమల్ల, గ్రామాల ప్రజలు యువకులు





20 నెలల్లోనే ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో ఇంకా బాగా చేస్తుందని నమ్మకంతో పార్టీలో చేరుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్ ఆధ్వర్యంలో వారిని కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అరక భూమేష్, సిడం జైవంత్, కుంరం రాము, అరక సూర్యబాన్, సిడం రవీందర్, సిడం జనార్దన్, పార్టీలో చేరారు. ఈ సమావేశంలో
మాజీ జడ్పీటీసీ కుంరం .చంద్రకళ రఘురామ్, సీనియర్ నాయకులు షేక్.ఇమామ్, ఆత్మ డైరెక్టర్ జింక. మల్లేష్ కంచం.లక్ష్మణ్,మాజి సర్పంచ్ పెందూర్. అనిల్, మండల మైనార్టీ చైర్మన్ ఎండి.రంజాన్, రషీద్, ప్రేమ సింగ్ బీరసబ్, బొడ్డు నారాయణ, జెల్ల భీమన్నా,ఆఫీజ్ శాప్పి.తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామం నుండి... పిడికెడు ఇసుక తరలించవద్దు .!

### పోలీస్ స్టేషన్ నిర్మాణం కు అయినా మెడికల్ కాలేజ్ నిర్మాణానికి అయినా ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

### కోడంగల్ కు ఇసుక తరలింపునకు నోఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న విశ్వనాథ్ పూర్ గ్రామస్తులు -తహసిల్దార్ కు వినతి పత్రం







**యాలాల ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా యాలాల మండలం విశ్వనాథ్ పూర్ కాకర వేణి నది నుండి కొడంగల్ అభివృద్ధి పనుల పేరుతో తరలిస్తున్న ఇసుక దోపిడీని విశ్వనాథ్ పూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుకను ఖాళీ చేయించారు..నూతన పోలీస్ స్టేషన్ కైనా సరే మెడికల్ కాలేజీ లకు ఐనా తమ గ్రామం నుండి పిడికెడు ఇసుక తరలించవద్దని గ్రామస్తులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఇసుక తరలించడం వల్ల కాకరవేణి నది ఒడ్డున, మరియు శివ సాగర్ ప్రాజెక్ట్ సమీపానా గల ఇసుకను తరలిస్తే సమీపానా గల పొలాల్లో గల బోర్లు వట్టి పోయే ప్రమాదం ఉందన్నారు. నది ఎండు ముఖం పట్టి బోర్ల ల్లో నీళ్లు రావడంలేదని గ్రామస్తులు ఆవేదనతో మొరపెట్టుకున్నారు. ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వవద్దని, తరలించవద్దని యాలాల తాహాసిల్దార్ వెంకట స్వామీ కి వినతి పత్రం సమర్పించారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీనివాస్ రెడ్డి, అశోక్, చెన్ వీరయ్య, మాధవరెడ్డి,చందు, తదితరులు ఉన్నారు.

# దేశ భక్తిని ప్రతిబింబించేలా తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 07(రిపబ్లిక్ న్యూస్)**
దేశ భక్తిని ప్రతిబింబించేలా తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.గురువారం కర్నూలు లోని తన క్యాంప్ కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల ప్రచార పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటి పై మువ్వన్నెల జండా) కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతోందన్నారు.. భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబించే విధంగా ఆగష్టు 15 వ తేదీ వరకు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి దేశ రాజధాని వరకు నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి భారతీయుడు తమ ఇళ్లలోకి జాతీయ జెండాను తీసుకువచ్చి గర్వంగా ఎగురవేసి వారి లో దేశ భక్తి పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా తిరంగా ప్రదర్శనలు, రంగోలి పోటీలు, తిరంగా రాఖి తయారీ, వర్కుషాప్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ




అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల వారసులు, వివిధ రంగాల ప్రముఖుల ను ఆహ్వానించి తిరంగా ప్రదర్శనలు నిర్వహించాలని, ఈ ప్రదర్శనలో డ్వాక్రా మహిళల భాగస్వామ్యం చేస్తూ మువ్వన్నెల జండాల ప్రదర్శన, అమ్మకం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్ / బూత్ లను ఏర్పాటు చేసి, సెల్ఫీ ఫోటోలను **www.harghar-tiranga.com** లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..దేశ భక్తి ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ భక్తి గీతాల పోటీలు, నాటికలు ఏర్పాటు చేయాలని, తిరంగా బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈఓ డా. కె వేణుగోపాల్, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్ పాల్ , పీడీ డి.ఆర్.డి.ఎ రమణారెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో తప్పిపోయిన వారిని కనిపెట్టేందుకు ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం

### ప్రత్యేక పోలీస్ బృందాల ద్వారా గాలింపు చర్యలు

### ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో పది సంవత్సరాల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును చేదించిన పోలీసు బృందాలు

### సత్ఫలితాలను ఇస్తున్న ఆపరేషన్ కార్యక్రమం -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, ఆగస్టు 7, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా తప్పిపోయిన బాలికలను గుర్తించడం, రక్షించడం వారి






కుటుంబాలతో కలపడం కొరకు ఆపరేషన్ ట్రేస్ అనే కార్యక్రమం నిర్వహించాలన్న ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్లలో ఎస్.డి.పి. ఓ ఆధ్వర్యంలో ఆపరేషన్ ట్రేస్ కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. **ఆపరేషన్ "ట్రేస్" వివరణ :**ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 10 సంవత్సరాల క్రితం తప్పిపోయిన అమ్మాయిని ట్రేస్ చేసి తల్లిదండ్రులకు అప్పగించిన ఆత్మకూరు పోలీసులు.
**కేసు వివరాలు:**ఆత్మకూరు పట్టణానికి చెందిన మిస్సింగ్ గర్ల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో తక్కువ మార్కులు వచ్చాయని తల్లిదండ్రులు మందలించడంతో 2015లో ఇంటి నుంచి వెళ్లిపోవడం జరిగింది. ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 76/2015 గా మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా గాలింపు చర్యలు చేపట్టగా ఆచూకీ లభించకపోవడంతో కేసును క్లోజ్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు కేసు రీఓపెన్ చేసి దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఎట్టకేలకు కర్ణాటక రాష్ట్రంలో చిక్బల్లాపూర్ జిల్లాలో నగరిగిరి అనే ఓం శాంతి ఓం ఆశ్రమంలో మిస్సింగ్ గర్ల్ ఉన్నట్లు గుర్తించి నేడు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ఆత్మకూరు ఎమ్మార్వో సమక్షంలో మిస్సింగ్ గర్ల్ ను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. పై కేసును చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాముని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# నేషనల్ హెల్త్ మిషన్ - కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**: ఏ పి జి ఈ ఏ నందికొట్కూరు అధ్యక్షులు రాగిని నర్సరాజు : గ్రామ రెవిన్యూ సహాయకులకు పే స్కేలు అమలు చేయాలి**



**నందికొట్కూరు, ఆగష్టు 07, (రిపబ్లిక్ న్యూస్) :** డాక్టర్స్ కు నాన్ ప్రైవేట్ ప్రాక్టీస్ అలయన్స్ వెంటనే చెల్లించాలని నందికొట్కూరు తాలుకా అధ్యక్షుడు ఆర్.నర్సరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలపై రండి....టి తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని నందికొట్కూరు తాలుకా అధ్యక్షుడు రాగిని.నర్సరాజు, కార్యదర్శి భువనేశ్వరి అధ్యక్షతన నందికొట్కూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏ పి జి ఈ ఏ తాలుకా అధ్యక్షుడు ఆర్ నర్సరాజు మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో జీవో నెంబర్ 60 మరియు జీవో నెంబర్ 62 నోటిఫికేషన్ ద్వారా డాక్టర్లను కన్సాలిడేటెడ్ పే కింద నియామకం చేశారని, రెండు సంవత్సరముల కాలం పూర్తి చేసిన డాక్టర్లకు స్కేల్ ఇవ్వడమే కాకుండా నాన్ ప్రైవేట్ ప్రాక్టీస్ అలవెన్స్ బేసిక్ పే లో 12% ఇస్తామని ఆ జీవో ద్వారా నియమితులైన డాక్టర్లకి తెలియజేశారు. అయితే డాక్టర్లకి ప్రస్తుతం అమలు చేయకపోగా రెండు సంవత్సరములకు రావలసిన ఇంక్రిమెంట్లు కూడా డాక్టర్లు నష్టపోయారని రండి టీ తాగుతూ మాట్లాడుకుందామనే అనే సమావేశంలో చర్చించి వెంటనే ప్రభుత్వం ఈ విషయంలో డాక్టర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు హెల్త్ బెనిఫిట్స్ కల్పిస్తూ ఆరోగ్యశ్రీ నందు లేకపోతే ఈ హెచ్ ఎస్ సౌకర్యం కల్పించాలని, 2014 వరకు కాంట్రాక్టు ప్రతిపాదికన పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులైజేషన్ చేస్తూ గత ప్రభుత్వం రెగ్యులర్ చేసినా మెడికల్ డిపార్ట్మెంట్లో కేవలం డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ లో ఏ ఒక్క ఎంప్లాయ్ కూడా రెగ్యులర్ కాలేదని దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2014 తర్వాత నియమితులైన కాంట్రాక్ట్ సిబ్బందికి వందశాతం గ్రాస్ శాలరీ ఇస్తామని తెలియజేశారని ఇంతవరకు ఎటువంటి ప్రకటన వెలువడ లేదని మరియు మున్సిపల్ ఆఫీసులో ఆప్కాసులందు పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వేతనాలు పెంపుదల చేయడం జరిగిందని, మెడికల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి కూడా వేతన సవరణ జరిగి జీతం పెంచాలన్నారు. ఐ వి ఆర్ ఎస్ పై ప్రభుత్వం పునరాలోచించి ఫీడ్ బ్యాక్ ఆధారంగా చర్యలు తీసుకోవడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఖండించిందని ఎటువంటి ఆధారాలు లేకుండానే ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం దుర్మార్గ మైన చర్యగా పేర్కొన్నారు. తప్పు చేసిన వారిని నేరుగా విచారించి మాత్రమే చర్యలు తీసుకోవాలని కోరారు.

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ఏరియా హాస్పిటల్ గా మార్పు చేయాలి:**

నందికొట్కూరు మండలం నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రతి రోజు సుమారు 400 కు పైగా ఓపిలు వస్తుంటాయని అందుకు సరిపడా సిబ్బంది లేకపోవడం వల్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియా హాస్పిటల్ గా మార్పు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శి భువనేశ్వరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు పే స్కేలు అమలు చేయాలని, పే స్కేలు అమలుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు మహేశ్వరుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ పి జి ఈ ఏ నందికొట్కూరు తాలూకా కోశాధికారి రాముడు, ఉపాధ్యక్షులు మద్దిలేటి, నూరుల్లా, కృష్ణమూర్తి, నాగేశ్వరమ్మ మరియు కార్యదర్శులు మహబూబ్ భాషా , రాజశేఖర్, జ్యోతి, రేడియాలజిస్ట్ నవీన్, డాక్టర్లు మరియు మెడికల్ సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ సుధీంద్ర కుమారి ఘన సత్కారం




**మహానంది ఆగస్టు 07 (రిపబ్లిక్ న్యూస్):-** ఉద్యోగి అంకిత భావంతో చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని జెడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రగతి) గ్రామీణ బ్యాంకులో బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న సుధీంద్ర కుమారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ పీ.గిరీష్,క్యాషియర్ బి.శ్రీకాంత్,బ్యాంకు సిబ్బంది శివయ్య, చంద్రమౌళి,శివ తదితరులు పాల్గొన్నారు.

## రామ సుబ్బారెడ్డి సేవలు ప్రశంసనీయం

**- ప్రిన్సిపల్ వెంకట నారాయణ**



**బండి ఆత్మకూరు, ఆగస్టు 7, (రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు రామసుబ్బారెడ్డి సేవలు ప్రశంస నీయమని కళాశాల ప్రిన్సిపల్ వెంకట నారాయణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్కల అధ్యాపకుడిగా పనిచేస్తున్న రామసుబ్బారెడ్డి ఇటీవల పదవి విరమణ పొందారు. దీంతో సహచర అధ్యాపక సిబ్బంది, ప్రిన్సిపల్ తో కలిసి రామ సుబ్బారెడ్డి దంపతులను గురువారం ఘనంగా సన్మానించారు. కళాశాలలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి పూలమాలలు,శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి అనేది ఎంతో గొప్పదని ఇక్కడ ఉత్తమ సేవలు అందించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఆయన పవిత్రమైన అధ్యాపక వృతితో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని ఆయన సేవలను కొనియాడారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే రామ సుబ్బారెడ్డి తోటి అధ్యాపక సిబ్బందితో కలిసి మెలిసి ఉండే వారన్నారు.కానీ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఉన్నన్ని రోజులు తాము ఎంచుకున్న వృత్తికి న్యాయం చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందిన్నారు. అనంతరం సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ ఇంటర్ విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది జి.రఘునాథరెడ్డి, ఎస్.మసురుద్దీన్, వి.సురేష్, ప్రసాద్, శివరామ కృష్ణ, మౌలాలి, కిరణ్, జయమ్మ, రమ తులసి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విశ్వకవి ఠాగూర్ వర్ధంతి

**గ్రంథాలయంలో రవీంద్రనాథ్ ఠాగూర్ 84వ వర్ధంతి వేడుకలు**




**నంద్యాల అక్టోబర్ 7( రిపబ్లిక్ న్యూస్) :** రికార్డ్ అసిస్టెంట్ ఆర్.ఇ.శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ పింగళి సూరన స్మారక శాఖ గ్రంధాలయం %-% నంద్యాల నందు విశ్వకవి, జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారి 84వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత గ్రంథాలయాధికారి ఎం.వి.సుబ్బారావు ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . సుబ్బారావు మాట్లాడుతూ ఠాగూర్ చేసిన సేవలు మరువలేనివని మన జాతీయ గీత రూపకల్పనలో తను అందించిన సాహిత్యం అమోఘమైనదని కొనియాడారు. శ్రీధర్ మాట్లాడుతూ మన జాతీయగీతం జనగణమన, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మదనపల్లిలో రూపొందుందని, తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని,నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ఠాగూర్ అని అందులకే అతనిని విశ్వకవిగా పేరుగావించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలోనటరాజ గుప్తా, శ్రీనివాసులు, ప్రదీప్, ఆదినారాయణ,రవి, వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి హజ్ యాత్రికుల కృతజ్ఞతలు

**24 గంటల్లో రూ.లక్ష రాయితీ చెల్లింపు పై హర్షం**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసిన విజయవాడ ఎంబార్కేషన్ యాత్రికులు**




**అమరావతి ఆగస్టు 7( రిపబ్లిక్ న్యూస్) :**విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను ఎన్నుకుని, తక్కువ యాత్రికుల కారణంగా విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దుతో హైదరాబాద్ నుండి హజ్ యాత్రను పూర్తి చేసి ప్రభుత్వ రాయితీ ని అందుకున్న యాత్రికులు సియం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ముస్లిం మత పెద్దలు, సీనియర్ ఇమాములతో పాటు చేతిలో థ్యాంక్ యు సి. ఎం సార్ ప్లకార్డులు పట్టుకుని వారు కలిశారు.విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకున్న హజ్ యాత్రికులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు దృష్టికి తమ కృతజ్ఞతలను తీసుకువెళ్లాలని మంత్రి ఫరూక్ ను వారు కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ఎన్నుకున్న 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఇచ్చిన హామీ మేరకు రూ.72 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి 24 గంటల వ్యవధిలోనే బ్యాంక్ అకౌంట్లకు జమ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ 2026 హజ్ కి విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకున్న వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఏపీ నుంచి హజ్ కు వెళ్లే వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో ఆగస్టు 15లోగా మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**నీడ్ అసెస్మెంట్ సర్వే వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజా సానుకూల అవగాహన పెరిగేందుకు కృషి చేయాలి**

**నంద్యాల, ఆగస్టు, 07 (రిపబ్లిక్ న్యూస్) :-**
జిల్లాలో ఆగస్టు 15లోగా మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర సచివాలయం నుండి స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు, కేబినెట్ ఆమోదం పొందిన ప్రాజెక్టులకు భూ కేటాయింపులు, జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్లానింగ్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ప్రాజెక్టులు, అన్నదాత సుఖీభవ పథకానికి ఎన్పీసీఐ యాక్టివేషన్, యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.నంద్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.



వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ...

జిల్లాలో ఇప్పటి వరకూ స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ లో భాగంగా నమోదైన బంగారు కుటుంబాలకు త్వరితగతిన మార్గదర్శులను గుర్తించి మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న నీడ్ అసెస్మెంట్ సర్వేను వేగవంతం చేసి నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహనను పెంచి సానుకూల ప్రజా దృక్పథం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు అవసరమైన ప్రాంతాల్లో వినియోగించాలని, యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, అనవసరంగా యూరియా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా రైతులలో అవగాహన కలిగించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు.ఈ వీసీలో వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ డి.రామునాయక్, సిపిఓ వేణుగోపాల్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ లలితా, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు రక్షాబంధన్ తో ప్రారంభం

**నంద్యాల ఆగస్టు 7 (రిపబ్లిక్ న్యూస్) :**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు పురస్కరించుకొని నంద్యాల పట్టణ నందలి మున్సిపల్ పార్కులో గల ఆయుష్ యోగా కేంద్రం నందు వ్యవస్థాపకులు ఖండే ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో 9.8. 2025 అనగా శనివారం ఉదయం 11 గంటలకు రక్షాబంధన్ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.
ఈ సందర్భంగా ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ నవంబర్ 23 నాటికి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు అవతరించి వంద సంవత్సరాలు అవుతుంది, కాబట్టి ఆయుష్ యోగా కేంద్రం నందు యోగ సభ్యులు, దాతలు, సత్య సాయి భక్తులు మొదలగువారిచే, భగవాన్ సత్యసాయి చెప్పిన విధంగా అందర్నీ ప్రేమించండి - అందర్నీ సేవించండి అన్న నినాదంతో స్వామి అడుగుజాడల్లో నడుస్తూ స్వామి శతజయంతి సందర్భంగా వంద రోజులు 100 సేవా కార్యక్రమాలు,100 సత్సంగములు, 100 భజనలు ప్రతిరోజు ఏర్పాటు చేయడమైనది. ఈ 100 రోజుల సేవా కార్యక్రమంలో కంటి ఆపరేషన్లు, కుట్టు మిషన్లు, వికలాంగులకు ట్రై సైకిల్లు, వీల్ చైర్స్, కాలిపర్స్, కాళ్లు చేతులు విరిగిన వారికి కృత్రిమ అవయవములు, చెవిటి వారికి వినికిడి మిషన్లు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, స్వచ్ఛంద సంస్థలకు నిత్యావసర వస్తువులు, పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళు, గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాలు, మెడికల్ క్యాంపు ఇలా ఇవేకాకుండా రకరకాలుగా ఈ వంద రోజులలో ఏదో ఒకటి సేవా కార్యక్రమం జరుగును. ఈ రక్షాబంధన్ కార్యక్రమం నకు శ్రీ సత్య సాయి ధ్యాన మండలి వ్యవస్థాపకులు సత్యసేవక్, ప్రేమారవింద బిరుదాంకితులు బిక్షమయ్య గురూజీ సందేశం కూడా ఏర్పాటు చేయడమైనది.నేను నీకు రక్ష- నీవు నాకు రక్ష- మనం ఇరువురము దేశానికి రక్ష అన్న భావనతో ఏర్పాటు చేస్తున్న ఈ రక్షాబంధన్ కార్యక్రమం నకు సోదర భావముతో అందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు.ముఖ్య అతిథులుగా ఎన్ ఎం డి ఫరూక్ , బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి , కమీషనర్ శేసన్న , రామకృష్ణారెడ్డి ,కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ హాజరవుతున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమం నందు కేఎస్ఆర్ ఆంజనేయులు, నాగరాజు, ధనుంజయ వర్మ, శ్రీనివాసులు, జెట్టి వెంకటేశ్వర్లు, సులోచన టీచర్ వసుమతి, మధు తదితరులు పాల్గొన్నారు




## చేనేత కార్మికులకు అండగా ఉంటా

**కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

కాకినాడ, ఆగస్టు 7**(రిపబ్లిక్ న్యూస్):** : చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలకు అండగా ఉండడంతో పాటు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రతి లబ్ధిదారుడికి చేరేందుకు తనవంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు పిఠాపురం నియోజవర్గం యు. కొత్తపల్లి గ్రామంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు రావు అక్షయ్ నేతృత్వంలో పార్టీ నాయకులు స్థానిక చేనేత సంఘాల నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చేనేత కార్మికుల సంక్షేమం, నిధుల కోసం ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో గళమెత్తిన సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని స్థానిక నాయకులకు అందించి, వీటిపై చర్చించేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరగా, ఇదే విషయాన్ని స్థానిక జనసేన నాయకులు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత చేనేత సంఘాల నాయకులతో సమావేశమై అన్ని అంశాలు చర్చిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com